క్లుప్తంగా

పుస్తకాల అందజేత



మొగుళ్లపల్లి: మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు గుత్తికొండ సాంబయ్య నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం గ్రామంలోని విద్యార్థులకు షెటిళ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలన్నారు.

'ఉపసర్పంచ్‌కు, బిల్లులకు సంబంధం లేదు'

కాటారం: మండలంలోని చిద్నెపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ బాల్నె తిరుపతి ఆత్మహత్యకు పంచాయతీ బిల్లుల చెల్లింపులకు ఎలాంటి సంబంధం లేదని మండల పంచాయతీ అధికారి ఉపేంద్రయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిల్లుల కోసం ఉపసర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నారనే వార్తలు అవాస్తవమని అన్నారు. ఉపసర్పంచ్ తన భార్య చనిపోయినప్పటి నుంచి మానసిక వేదనను అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎస్ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.2,56,339 గ్రామపంచాయతీ ఖాతాలో జమ అయినట్లు పేర్కొన్నారు. అందులో నుంచి రూ.1,52,042 పెండింగ్ బిల్లులు చెల్లించడం జరిగిందని రూ.1,03,697 గ్రామపంచాయతీ ఖాతాలో నిల్వ ఉన్నట్లు ఎంపీఓ వివరించారు. రైతువేదికకు సంబంధించి అదనపు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కోరడం జరిగిందని పూర్తి వివరాలను సమర్పించాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. బిల్లులకు ఉపసర్పంచ్‌కి ఎలాంటి సంబంధం లేదని సర్పంచ్ కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అసత్య ప్రచారాలను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఎంపీఓ పేర్కొన్నారు.

కమిటీ ఎన్నిక

చిట్యాల: మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా గుమ్మడి సత్యనారాయణ, అధ్యక్షుడిగా బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా సరిగొమ్ముల సదయ్య, తాటికంటి రాజు కుమార్, ప్రధాన కార్యదర్శిగా అంకం సురేష్, సహాయ కార్యదర్శులుగా చిలుముల రాజమౌళి, బైరం రామకృష్ణ, కోశాధికారిగా మొలుగురి కుమార్, ప్రచార కార్యదర్శిగా బుర్ర కృష్ణ, సంకెండ్ల రమేష్, సభ్యులుగా శనిగరపు మొగిలి, దాసరపు సాంబయ్య, బుర్ర రఘు, ఈగ కోటి, పాత సత్యనారాయణ, మైదం రాజకుమార్, గంగాధర్ రవి, బుర్ర కరుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, దివ్యాంగుల జిల్లా కమిటీ అధ్యక్షుడు కొడారి సారయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల మహిళా అధ్యక్షురాలు మెరుగు లక్ష్మి, ఎంపీటీసీ దబ్బెట అనిల్, శ్రీనివాస్ గౌడ్ దొడ్డి కిష్టయ్య, కుమార్, సృజన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం బహూకరణ

నర్సంపేట : నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంఎస్పీ ప్రతినిధులు, డీపీఆర్‌పీఎస్ ఉద్యమ ప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఎమ్మెల్యే దంపతుల చిత్రపటం బహూకరించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్, డీపీఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు అందె రవి, తడుగుల విజయ్, కట్ల రాజశేఖర్, కదిర అనిత, కవిత, మమత, రమ, శారద, ఆరోగ్యమ్మ, వేల్పుగొండ రాజు, మాదాసి బాబు, నిరంజన్, నారాయణ, సుధాకర్, అక్బర్ పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రాంత బీసీ కులాలను చేర్చవద్దు



పరకాల: ఆంధ్ర ప్రాంత బీసీ 'ఏ'కు సంబంధించిన 26 కులాలను తెలంగాణ ప్రాంత బీసీ కుల జాబితాలో చేర్చవద్దని బీసీ 'ఏ' కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అమరధామం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ బయ్య సాంబమూర్తి మాట్లాడారు. ఆంధ్ర ప్రాంత బీసీ ఏకు సంబంధించిన 26 కులాలను తెలంగాణ ప్రాంత బీసీ కుల జాబితాలో చేర్చడంతో చాలా అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నేరేళ్ల విజయ్‌కుమార్, కొత్త పల్లి శంకర్, మహేందర్, శ్రవన్, సురేందర్, నేరేళ్ల రవి, రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు



టేకుమట్ల: సంబురాలు జరుపుకుంటున్న ప్రజలు



కాటారం: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



టేకుమట్ల సీఎస్ఐ చర్చిలో..

కాటారం: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం యువత, మహిళలు, ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అలాగే ఎంపీటీసీ జాడి మహేశ్వరీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీఆనంద ధర్మ శాస్త అయ్యప్ప స్వామి ఆలయం, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, పలువురు ప్రజాప్రతినిధులు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్సాహంగా న్యూఇయర్ వేడుకలు

మహదేవపూర్: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో యువకులు నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌లు కట్‌చేసి స్నేహితులతో సంబురాలు నిర్వహించుకున్నారు. అలాగే రాపెల్లికోట, బెగ్లూర్ గ్రామాలలో ఏసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరంలో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.

టేకుమట్ల/రేగొండ: టేకుమట్ల, రేగొండ మండల కేంద్రాలతో పాటు ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆయా మండలాల ఎస్సైలు రాజు, శ్రీకాంత్‌రెడ్డి బందోబస్తు నిర్వహించారు.

మల్హర్: మండల వ్యాప్తంగా 2023 న్యూఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. చిన్నాపెద్ద తేడాలేకుండా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అర్ధరాత్రి దాటాక కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఆదివారం తెల్లవారు జామున ఇంటి ముందు మహిళలు, యువతులు ఇంటి ముందు ముగ్గులు వేశారు. అలాగే ఒకరికొకరు పలకరించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చర్చిలల్లో క్రైస్తవులు పార్థనలు చేశారు.

మహాముత్తారం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులు కులమతాలకు అతీతంగా వేడుకలు నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో శనివారం రాత్రి ప్రధాన వీధుల్లో కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



మహదేవపూర్: చర్చిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న క్రిస్టియన్లు



రేగొండలో గస్తీ నిర్వహిస్తున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి



రేగొండ వాణి విద్యానికేతన్ పాఠశాలలో..



మహాముత్తారం: కనుకునూర్‌లో..



తాడిచర్ల చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

రానున్నది బీజేపీ ప్రభుత్వమే



బీజేపీలోకి ఆహ్వానిస్తున్న కీర్తిరెడ్డి

టేకుమట్ల(రేగొండ): రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ఆదివారం రేగొండ మండలంలోని రాయపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని, పలు పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. అందులో భాగంగానే యువ నాయకుడు నీటూరి శ్రీను బీజేపీలో చేరినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఆమె వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న, నాయకులు దాట్ల ఐలయ్య, దాట్ల రమేష్, వీసం దేవేందర్‌రెడ్డి, జాలిగపు నరేందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

నేడు వైకుంఠ ఏకాదశి

టేకుమట్ల: మండలంలోని ఆశిరెడ్డిపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో నేడు(సోమవారం) ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలను నిర్వహించనున్నట్లు సర్పంచ్ వెలిశెట్టి స్వర్ణలతసురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పూజలో పాల్గొన్న జెడ్పీటీసీ సాగర్, నాయకులు

చిట్యాల: మండలంలోని నాపాక లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల జాతరను జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఆదివారం ప్రారంభించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో జెడ్పీటీసీ పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్య వచనము, హోమం కార్యక్రమం చేపట్టారు. నేడు(సోమవారం) ఆలయంలో తూర్పు ద్వారా దర్శనం, కల్యాణ మహోత్సవ కార్యక్రమం, అన్న ప్రసాదములు, కోలాట ప్రదర్శనలు నిర్వహించడంతో జాతర ముగుస్తుందని, జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవాలయ చైర్మన్ బీరవోలు రాంరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకర చార్యులు, రమేష్, నిర్వహకులు సంపత్ రెడ్డి, దుద్దుకూరి పుష్పనీల, రవీందర్, మహేందర్, మాసు రమేష్, కట్కూరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

పరకాల: నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా పెండింగ్ పనులన్నీ ఈ ఏడాది మార్చినెల వరకు పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు మొలుగూరి భిక్షపతి కోరారు. పూర్తిచేయని పక్షంలో బీజేపీ పక్షాన పోరాటాలు కొనసాగిస్తామన్నారు. మండలంలోని కామారెడ్డిపల్లె గ్రామానికి చెందిన బీఎస్పీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు మొలుగూరి భిక్షపతి సమక్షంలో బీజేపీలో చేరారు. ఆదివారం పార్టీ కండువలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్, నాయకుడు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ జయంత్‌లాల్, పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, పరకాల మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సంఘ పురుషోత్తం, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఆకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న భిక్షపతి

మండల అభివృద్ధిపై చర్చకు రావాలి



సమావేశంలో మాట్లాడుతున్న గండు రాము

దామెర: మండలానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రాము బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పరకాల నియోజవర్గ అభివృద్ధి ప్రదాత చల్లా ధర్మారెడ్డిపై అవాక్కులు, చెవాక్కులు పేలితే ఊరుకునేదిలేదని అన్నారు. పులుకుర్తి రైతుల ఆవేదనను అర్థంచేసుకున్న ఎమ్మెల్యే రోడ్డును మంజూరుచేస్తే, నిధారమైన ఆరోపనలు చేయడం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతికి తగదని వెల్లడించారు. సమావేశంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ ఎండీ. జాకిర్‌అలీ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోలం కృపాకర్ రెడ్డి, దళిత బంధు చైర్మన్ గరిగె క్రిష్ణమూర్తి, నాయకులు శంకర్, దాడి మల్లయ్య, బత్తిని రాజు, ప్రసాద్, హింగె బాబురావు, రాజమౌళితో పాటు తదితరులు పాల్గొన్నారు.

భీంరెడ్డి నర్సింహారెడ్డి శతజయంతి ఉత్సవాలు

దామెర : కామ్రేడ్ భీంరెడ్డి నర్సింహారెడ్డి శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంసీపీఐయూ జిల్లా సహాయకార్యదర్శి నీల రవీందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పరికిరాల భూమయ్య ఆదివారం అన్నారు. మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించిన అనంతరం శతజయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 9న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న శతజయంతి వార్షిక ఉత్సవాలకు అధికసంఖ్యలో కార్యకర్తలు, కవులు, కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరంజీవి, హంసరెడ్డి, ఓదయ్య, అక్బర్‌పాషా, లక్ష్మీకాంతరావు, ఎల్లయ్య, నారాయణ, ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించడంలో విఫలం

మొగుళ్లపల్లి: ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షతన అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో పేద వారు బ్రతకలేని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. ఎనిమిదేళ్లలో ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ దుర్మార్గమైన పాలన చేస్తున్నారని ఆరోపించారు. దేశానికి దశాదిశ నిర్దేశించగల బలమైన నాయకుడు రాహుల్ గాంధీయేనని అన్నారు. ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు పోల్నేని లింగారావు, మండ రవీందర్, తక్కళ్లపల్లి రాజు, దేవేందర్ రెడ్డి, నీరటి మహేందర్, నీల రాజు, ప్రసాద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న సత్యనారాయణరావు

క్యాలెండర్ ఆవిష్కరణ.

టేకుమట్ల(రేగొండ): కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, దేవేందర్‌లు రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆదివారం రేగొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నర్సయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆయన వెంట నాయకులు గండి తిరుపతి, మేకల భిక్షపతి, కొలెపాక సాంబయ్య, రావుల సందీప్, అజ్మీరా బిందురామ్, బండి పవన్, రావుల రాకేష్, సన్నీ, తదితరులు ఉన్నారు.



రేగొండలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చేయూత



బియ్యం అందజేస్తున్న సభ్యులు

ఎస్ఎస్ తాడ్వాయి : మండల కేంద్రానికి చెందిన లైబ్రేరియన్ ఆలెం కోదండపాణి కుటుంబానికి స్థానిక ఎస్టీ కాలనీకి చెందిన ట్రెండ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేయూత అందించారు. తొలుత కోదండపాణి కుటుంబాన్ని యూత్ అధ్యక్షుడు తాటి నరేశ్ ఆదివారం పరామర్శించారు. క్వింటాన్నర బియ్యంతోపాటు వెయ్యి రూపాయలు నగదు అందజేశారు. అలాగే రెడ్డిగూడెంకు చెందిన కొలిపాక సత్యం బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇర్ప సునీల్, యూత్ సభ్యులు మోకాళ్ల వెంకటేశ్, బాలాజీ, గ్రామ పెద్దలు ఊకె రామయ్య, తాటి రాంచంద్రు, ఇర్ప స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నల్లబెల్లి : మండలంలోని ముచ్చింపుల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ఊడుగుల సునీత ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, సర్పంచ్‌లు బొట్ల సువర్ణ, ఊరటి అమరేందర్, నాయకులు పులి సంతోష్ కుమార్, బోనగాని మోహన్, ధర్మారం సాంబయ్య, బత్తి కుమారస్వామి, కక్కెర్ల సురేష్, చేరాలు, స్వామి, సాంబయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ



టీ షర్టులు పంపిణీ చేస్తున్న రవీందర్

గణపురం: మండలకేంద్రంలోని క్రీడాకారులకు అదే గ్రామానికి చెందిన పబ్బ రవీందర్ టీ షర్టులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బోయిని సాంబయ్య, గణపురం పట్టణ అధ్యక్షుడు గుర్రం తిరుపతి, యంగ్‌స్టార్ యూత్ క్రీడాకారులు మామిడిశెట్టి రవీందర్, మోటపోతుల చందర్ గౌడ్, యాంసాని రాజన్న, తిరుపతి, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి

ఎస్ఎస్ తాడ్వాయి : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని గంగారం సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వర్‌రావు కోరారు. మండలంలోని గంగారం గ్రామంలో సమ్మక్క సారక్క ఆదివాసీ పొదుపు సంఘం, మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రం సంఘం ప్రెసిడెంట్ కొర్నబెల్లి గణేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుందారపు లాలయ్య, రైతులు మేడిశెట్టి నర్సింహులు, లక్ష్మయ్య, రాములు, నర్సింగరావు, రాము, భిక్షపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగేశ్వర్‌రావు

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

నర్సంపేట : పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గానికి చెందిన 68మంది లబ్ధిదారులకు రూ.36లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుకు ఆర్థికసాయం అందించిన ఘనత ఒక్క కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పాల్గొన్నారు. అలాగే నర్సంపేట మండలం జీజీఆర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తుత్తురు బసవరాజం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు రూ.2లక్షల విలువైన పార్టీ ప్రమాద బీమా చెక్కును అందజేశారు.